25 లక్షల టన్నుల పత్తి దిగుబడి అంచనా

● కలెక్టర్ల పర్యవేక్షణలో కొనుగోళ్ల ప్రక్రియ ● సాయంత్రం 6వరకూ విక్రయాలు

● రైతులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ● మంత్రి తుమ్మల హెచ్చరిక

మనతెలంగాణ/హైదరాబాద్:రాష్ట్రంలో రైతుల నుంచి ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ప్రత్తి కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 42.23 లక్షల ఎకరాలలో ప్రత్తి సాగు జరిగినట్లు ఇప్పటికే వ్యవసాయశాఖ నిర్ధారించగా, 25.33 లక్షల టన్నుల ప్రత్తి ఉత్పత్తి కాగలదని అంచనా వేసినట్లు తెలిపారు. దానికి తగ్గట్టు ప్రత్తి మార్కెట్లకు చేరుకోకముందే ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా మంత్రిగా ఆదేశించారు. ఇదివరకే మంత్రి గత నెల 9న తేదీన కాటన్ కార్పోరేషన్ సిఎండితోపాటు రాష్ట్ర జిన్నింగ్ మిల్లర్లతో సచివాలయం నందు సమావేశం జరిపి రాష్ట్రంలో అందరు మిల్లర్లు టెండర్ లో పాల్గొనెల ఒప్పించారు. దీంతో 351 జిన్నింగ్ మిల్లులలో 319 జిన్నింగ్ మిల్లర్లు టెండర్ లో పాల్గొన్నాయి. వీటిని నోటిఫైడ్ కేంద్రాలుగా ప్రకటించే అధికారం ఆయా జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. అదేవిధంగా ప్రత్తి మార్కెటింగ్ సీజన్ పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా కమిటీల ఏర్పాటు చేసి, ఆయా కమిటీల ద్వారా రాష్ట్రంలో ప్రత్తి మార్కెటింగ్ సజావుగా జరిగేటట్లు నిరంతర పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ శాఖ ద్వారా ప్రత్తి రైతుల వివరములు ఇప్పటికే సేకరించినందున, మార్కెటింగ్ శాఖ వారి ప్రత్తి కొనుగోలు సాఫ్ట్‌వేర్‌లో ఈ రైతుల వివరాలను సులువుగా గుర్తించే ఏర్పాటు చేసినట్లు మార్కెటింగ్ అధికారులు మంత్రికి తెలియజేశారు. అంతేగాక ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా ఈ సంవత్సరం రైతులకు సులువుగా ప్రత్తి అమ్ముటకు అదనపు వివరములు వాట్సాప్ ద్వారా

తెలియజేస్తామని తెలిపారు. రైతు ఎంత పంటను సి.సి.ఐ. ద్వారా అమ్ముకోవచ్చు. అమ్మిన పంటకు సంబంధించిన మొత్తం , వాటికి సంబంధించిన చెల్లింపు వివరముల స్థితిగతులు,ఆయా కొనుగోలు కేంద్రాలలో వేచివుండు సమయం తదితర అంశాలపై మంత్రి స్పందిస్తూ రైతులు పంట అమ్ముటకు ఏ కేంద్రమునకు వెళితే త్వరగా అమ్ముకొనుటకు వీలు అవుతుందో తెలుసుకునే వెసులుబాటు కల్పించాలని, అమ్మిన పంట మొత్తం అకౌంట్ లో జమ అయ్యేవరకు రైతులకు వివరములు తెలుసుకునే ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు.

పెండింగ్ బిల్లులు, డి.ఎ.లు విడుదల చేయాలి

ముఖ్యమంత్రికి పిఆర్‌టియుటిఎస్ విజ్ఞప్తి

మన తెలంగాణ/హైదరాబాద్ : పెండింగ్‌లోవున్న 5 డి.ఎ.ల విడుదలతో పాటు గత రెండు సంవత్సరాలుగా పోస్టులు వున్న ఉపాధ్యాయులకు సంబంధించిన జి.పి.యఫ్, మెడికల్, సరెండర్ లీవు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు, సప్లిమెంటరీ వేతనాలు, టి.యస్.జి.యల్.ఇ బకాయిలు వెంటనే చెల్లించాలని పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, పుల్లం దామోదర్‌రెడ్డి, ఎంఎల్సీ కూర రఘోత్తంరెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలపై చర్చించారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనలు రూపొందించి పదోన్నతులు కల్పించాలని కె.జి.బి.వి ఉపాధ్యాయునులకు కనీస వేతనం వర్తింపచేయాలని, మోడల్ స్కూల్, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు అందించాలని, గురుకుల పాఠశాలల టైంటేబుల్ సవరించాలని సిఎం కోరగా సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమస్యల పరిష్కా రానికి స్పష్టమైన హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సీలు మోహన్‌రెడ్డి, పూల రవీందర్, రాష్ట్ర మాజీ బాధ్యులు వెంకట్‌రెడ్డి, కమలాకర్‌రావు, లక్ష్మణ్, నాయకులు శ్రీనివాస రెడ్డి, జితేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరగాడి అరెస్ట్

మన తెలంగాణ/హైదరాబాద్ : మోసపూరిత విదేశీ చెల్లింపుల స్కీమ్‌కు సంబంధించి ఫిర్యాదుదారుడికి రూ. 7.19 కోట్ల నష్టం కలిగించిన బెంగ కూరుకు చెందిన ఒక వ్యక్తిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేసింది. ఫిర్యాదు ఆధారంగా బెంగళూరులోని విజ్ఞాన్ నగర్‌కు చెందిన సునీల్ కుమార్ మాస్తి రత్నప్ప (35) అనే వ్యక్తిని టిజిసిఎస్‌బి పోలీసులు అరెస్టు చేసినట్లు డిజిపి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో వెల్ల డించింది. రాష్ట్రంలోని నల్గొండ జిల్లా కొండ మల్లేపల్లికి చెందిన ఫిర్యాదుదారుడికి అతని రియల్ ఎస్టేట్ వ్యాపార భాగస్వామి గిరి ద్వారా రత్నప్ప పరిచయం అయ్యాడు. ఇతర సహచరులతో కలిసి వారు ఆగస్టు 2023 నుండి ఏప్రిల్ 2024 వరకు 280 లావాదేవీలలో 80 బ్యాంకు ఖాతాలకు రూ. 7.18 కోట్లను బదిలీ చేయాలని ఫిర్యాదుదారుని ఒప్పించారని పోలీసులు వెల్లడించారు. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ స్వాధీనం చేసుకున్న విరాళాలుగా పంపిన అంతర్జాతీయ రెమిటెన్స్‌ల విడుదలకు సంబంధించిన ముందస్తు పన్ను, ఫీజులు, ఛార్జీలకు సంబంధించిన లావాదేవీల కోసం ఈ నిధులు బదిలీ చేశారు. స్వాధీనం చేసుకున్న సొమ్మును విడుదల చేయగానే బాధితుడికి 30 శాతం కమీషన్ ఇస్తానని హామీ ఇచ్చారు. గిరి సహకారంతో స్వాధీనం చేసుకున్న విరాళాలను ప్రాసెసింగ్ రుసుము, ఇతర పన్నులు చెల్లించిన తర్వాత విడుదల చేయవచ్చని రత్నప్ప ఫిర్యాదుదారుని నమ్మించాడు. వారు తమ విశ్వసనీయతను పెంచుకోవడానికి వాట్సాప్ ద్వారా విదేశీ బ్యాంకులు, ఆర్‌బిఐ, ఇతర అంతర్జాతీయ ఏజెన్సీలు జారీ చేసిన నకిలీ లేఖలను పంచుకున్నారు. స్వాధీనం చేసుకున్న విరాళాల విడుదలను సులభతరం చేయడానికి, బాధితుడు రత్నప్ప ఖాతాతో సహా 80 ఖాతాలకు నిధులను బదిలీ చేయడానికి ఒప్పించాడు. అదనంగా, రత్నప్పను నేషనల్ జ్యూట్ బోర్డు ఛైర్మ న్‌గా మాడ్చేళ్లపాటు నియమిస్తున్నట్లు జోలి మంత్రిత్వ శాఖ నుండి వచ్చిన నకిలీ లేఖను బాధితుడికి చూపించారు, రత్నప్ప ప్రభావం వల్ల నిధులు విడుదల కావచ్చని అతనికి మరింత నమ్మకం ప్రోది చేశారు. ఈ విధంగా సైబర్ మోసానికి తెగబడ్డ నిందితుడిని టిజిసిఎస్‌బి పోలీసులు అరెస్ట్ చేశారు.

సిఎంఆర్‌పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం

వైజాగ్ పటం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లిక్

మన తెలంగాణ/హైదరాబాద్ : సిఎంఆర్ షాపింగ్ మాల్‌పై సోషల్ మీడియాలో జరుగుతున్న నకిలీ, మార్పింగ్ చేసిన పోస్టు దుష్ప్రచారాన్ని తాము ఖండిస్తున్నట్లు దివైజాగపటం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కంకటాల మల్లిక్ తెలిపారు. ఇటీవలి కాలంలో కొంతమంది పోటీదారులు సి.ఎం.ఆర్ ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశంతో కావాలనే సి.ఎం.ఆర్ లోగోను ఒక సోషల్ మీడియా పోస్టులో మార్పింగ్ చేసి సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్ కు వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని, దీనిని పూర్తిగా ఖండిస్తున్నా మని, ప్రజలందరూ దీనిని గమనించాలని, ఏదైనా ఫేక్

పోస్టు చేసినప్పుడు అది అవునా? కాదా? అని నిర్ధారణ చేసుకుని పోస్టులు చేయాలని దీనివలన ప్రజలలో మంచి గుర్తింపు ఉన్న సంస్థలపై వ్యతిరేక భావం కలుగుతుందన్నారు. ఈ సోషల్‌మీడియాలో జరుగుతున్న పోస్టును తగినటువంటి ఆధారాలతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా లలో సైబర్ క్రైమ్, మా స్టోరు ఉన్న ప్రతి పోలీసు స్టేషన్‌లో పైన తెలిపిన పోస్టు దుష్ప్రచారానికి బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవలసినదిగా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారన్నారు. మతపరమైన అంశాన్ని జోడించి ఫేక్ పోస్టులతో ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి పోస్టర్ని ఎవ్వరు సి.ఎం.ఆర్ కూడా ముద్రించ లేదని, దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని వి.సి.సి.ఐ ప్రెసిడెంట్ ఎం.సుదర్శన స్వామి అన్నారు.

మరో 60 మంది వైద్యుల రాజీనామా

కోల్‌కతా :కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో వైద్యవిద్యార్థిని హత్యాచారం సంఘటన నేపథ్యంలో రాజీనామా పర్వం కొనసాగుతోంది. మృతురాలికి న్యాయం జరగాలంటూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా మరో 60 మంది సీనియర్ డాక్టర్లు తమ రాజీనామాలు సమర్పించారు. మంగళవారం 50 మంది సీనియర్ డాక్టర్లు , బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తమ డిమాండ్లు నెరవేర్చేయకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా, సానుకూల చర్యలు లేవని ఆరోపిస్తూ ఏడుగురు జూనియర్ వైద్యులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు.

ధాన్యం సేకరణకు సమగ్ర ప్రణాళిక సిద్ధం

ప్రభుత్వం దృష్టికి మిల్లర్ల సమస్యలు : డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

మనతెలంగాణ/హైదరాబద్:ధాన్యం సేకరణకు సంబంధించి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో సిద్ధంగా ఉందని మంత్రివర్గ ఉపసంఘం వెల్లడించింది. బుధవారం ధాన్యం సేకరణ పై రైస్ మిల్లర్స్ తో నిర్వహించిన సమావేశంలో ఉపసంఘం చైర్మన్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వచ్చే వరి ధాన్యం సేకరణకు రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. రైతుల నుంచి రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్లో రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని నిర్ణిత గడువు లోగా బియ్యంగా మార్చి ప్రభుత్వానికి అందించాలని వెల్లడించారు. రైస్ మిల్లర్ల సమస్యలను క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో సమస్యల మూలాల్లోకి వెళ్లి చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పెరిగిన ధరలు మారిన అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం పాజిటివ్ దృక్పథంతో మిల్లర్ల పట్ల నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇప్పటికే మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు. మంతి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న రకం వరిసాగును ప్రోత్సహిస్తూ ప్రభుత్వం రైతులకు క్వింటాలకు రూ.500బోనస్ అందజేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ధాన్యాన్ని సన్నరకం ధాన్యం బస్తాలను ఎరుపు దారంతో కుట్టాలని, దొడ్డు రకం ధాన్యం బస్తాలను ఆకు పచ్చ దారంతో కుట్టి వేయాలని తెలిపారు. రెండు రకాల ధాన్యాలను వేర్వేరుగా మిల్లులకు తరలించాలన్నారు.

P.R.R. College of Commerce and Management (PADL)
(Approved by AICTE & Affiliated to O.U.)
Near Narsingi, Hyderabad-500089.Ph: 7893134856
MBA SPOT ADMISSION TSICET 2024
Submission of Applications: 10/10/2024 to 14/10/2024
Date of Spot Admission: 15/10/2024

SPOT Admission Seat Category	Vacant Seat/s
OC_GIRLS_OU	1

Interested candidates can refer the Guidelines for Spot Admissions placed on tgicet.nic.in website and apply. Display of Merit list and admissions at 11:00 a.m. on 15/10/2024. Tuition fees payable is 44000/- per annum.
Note: Fee reimbursement is not applicable to Candidates joining in Spot Admissions.
Dated: 09/10/2024 Secretary

PALLAVI ENGINEERING COLLEGE
(UGC AUTONOMOUS)
Kuntloor(V), Abdullapurmet(M), Hayathnagar, R.R.Dist-504 505.
(Approved by AICTE and Affiliated to JNTUH)
Accredited by NAAC "A" GRADE
Ph:04029705122, Mobile No.8919549226, 6301148377
SPOT ADMISSIONS FOR MBA FIRST YEAR 2024-25
COLLEGE CODE: PALV & PALVSF
Interested & eligible candidates who have not taken admission so far and qualified in TG-ICET-2024 or possessing the marks with 49.5% and above (for OC) 44.5% and above (for SC/ST/BC) from 15th October 2024 and 16th October 2024 at 11:00 am at college premises with all original Certificates along with the Tuition fee & Special fee. Admissions will be made as per the guidelines of the Convenor, TGICET - 2024.
Date: 09-10-2024 Sd/- PRINCIPAL

BHARAT INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY
NAAC & NBA Courses Accredited
Mangalpally, Ibrahimpatnam, R.R. Dist.-501510. Ph: 9963479773, 6309448893
MBA B-CATEGORY & SPOT ADMISSIONS 2024-25
Eligible candidates can attend with Original Certificates along with photocopies in the college premises upto 16/10/2024 in between 10 AM to 4 PM. Admissions will be made as per guidelines.

ST. MARY'S CENTENARY COLLEGE OF MANAGEMENT
Managed by HAES, Approved by AICTE and Affiliated to OU
P.R.No.9-1-257/1, St. Francis Street, Sec-bad-500003, TG, India
www.smccom.in Ph: 8919119771
ADMISSION NOTIFICATION FOR MBA SPOT SEATS 2024-2025
Interested and eligible candidates can apply for spot admission into MBA 1st year in 04 vacant seats of TGICET convener quota on or before 11-10-2024. The admissions will be made as per rules and regulations of OU, TGICET-2024 and Govt. of TG.
Sd/- Director

MALLA REDDY ENGINEERING COLLEGE (MREC)
(AUTONOMOUS)
Maisammaguda, Dhulapally, Kompally, Medchal-Malkajgiri-500100
Affiliated to JNTUH, Approved by AICTE, Accredited by NAAC with A++ & NBA, 9348161125.
TG ICET-2024 ADMISSIONS I YEAR MBA
Eligible candidates who have not taken admission anywhere so far with TG ICET-2024 Rank or without Rank can apply for Institutional spot admission for available vacancies in our college up to 16/10/2024.Candidates should report to the college at 10.00AM on 16/10/2024 with all original certificates. The course that is available for spot admission is
MBA
The selected candidates are required to pay Tuition Fee and Processing Fee of Rs. 1300/- by TGICET qualified candidates and Rs. 2100/- for non TGICET qualified candidates. Spot Admissions will be carried out strictly as per Guidelines issued by the Convener TGICET-2024.
Note: Fee Reimbursement not applicable for Spot Admissions.

SIDDHARTHA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES ICETCODE SIDT
(Approved by AICTE & Affiliated to OSMANIA UNIVERSITY)
Just 5km from Uppal Depot, Korremula Road, Narapally,Ghatkesar, Medchal – Malkajgiri Dist. Telangana. 9542600088, 9908535188,http://www.siddhartha.co.in
NOTIFICATION FOR MBA & MCA I YEAR UNDER (SPOT) ADMISSIONS [2024-2025]

COLLAGE CODES	SIDT	SIDTSF
COURSES	MBA	MCA
UNDER SPOT ADMISSIONS VACANCIES	02	32

Applications forms are available at college office on all working days from 9.00 A.M. to 4.00 P.M. or application form can be downloaded from college website. The last date for the submission of filled –in application form is 17/10/2024, along with relevant documents and the eligibility criteria for admission will be as per the Govt. of Telangana.
Date: 10-10-2024 Sd/- PRINCIPAL

MLR Institute of Technology ICET CODE MLID
(Approved By AICTE, New Delhi, and Affiliated to JNTU, Hyderabad)
Dundigal Police Station Road, Gandimysamma 'X'Road, Dundigal-Gandimaisamma (M), Medchal-Dist., Hyderabad-500043
Ph: 9866675818 / 9652226061 Website:www.mlrit.ac.in
SPOT ADMISSIONS FOR TGICET-2024 (MBA)
Interested and eligible candidates who have not taken admission in any other Institute can attend Spot Admissions in person at college on or before 4:00 PM, 13-10-2024 along with all original certificates, Tution fee of Rs.60,000/-, Admission Fee, NBA fee & Miscellenious fee as per the Govt. Norms for allottment of seat under Spot Admission against the available vacancies. Admissions will be made as per the guidelines of the Convenor TGICET-2024. Fee reimbursement not applicable to Spot Admissions.
Date:10-10-2024 Dr.K.Srinivas Rao, Principal

MALLA REDDY INSTITUTE OF MANAGEMENT
Maisammaguda, Dhulapally, (Post-Via) Kompally, Secunderabad – 500 100
Ph: 9866855007 & 7093429900
TG ICET SPOT ADMISSIONS - I YEAR MBA - 2024
Eligible Candidates who have not taken admission anywhere so far with TG ICET Rank or without Rank can attend Institutional SPOT admissions for available vacancies in MBA. Application form can be obtained and deposited up to 14-10-24 at college. Candidates should report to the college at 11.00AM. on 15-10-24 with all original certificates. The selected candidates are required to pay Tuition Fee and Processing Fee of Rs. 1300/- by ICET qualified candidates and Rs. 2100/- for non qualified candidates. Spot admissions will be carried out strictly as per the Guidelines issued by the Convenor, TGICET – 2024.
Note : Fee Reimbursement NOT applicable for Spot Admissions.

MALLA REDDY COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (MLRD)
(Autonomous Institution – UGC, Govt. of India)
(Affiliated to JNTU Hyderabad, Approved by AICTE- Accredited by NBA & NAAC -'A' Grade - ISO 9001: 2015 certified)
Maisammaguda, Dhulapally, Post Kompally, Secunderabad – 500100.
Ph. 9640388872, 9133555162
TGICET INSTITUTIONAL SPOT ADMISSIONS - MBA 1st YEAR- 2024
Eligible candidates who have not taken admission anywhere so far with TGICET Rank or without Rank can attend Institutional spot admissions for available vacancies in MBA course
Candidates should submit the application on or before 16.10.2024.
Spot admissions at Institution: 16.10.2024.
The selected candidates are required to submit all original certificates and to pay Processing Fee of Rs.1300/- by TGICET qualified candidates and Rs.2100/- for non qualified candidates. Spot admissions will be carried out strictly as per the Guidelines issued by the Convener, TGICET-2024
Note: Fee Reimbursement not applicable for Spot Admissions.

కెనరా బ్యాంక్ Canara Bank — స్పెషలిజ్డ్ ఎస్.ఎమ్.ఇ. బ్రాంచ్ (13397). ఇండస్ట్రియల్ ఎస్టేట్, కర్నూలు. ఎపి-518003. ఫోన్: 08518-230597
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు
తు:
(1) M/s నవ్ రైజ్ ఫార్మాస్యూటికల్స్, ప్రొపరైటర్: శ్రీమతి. ఎన్.జె. అనురాధ, ఎన్.నెం. 207/1, 207/3, ఫ్లాట్ నెం. 6 (దక్షిణ భాగం), సాయి సన్నిధి రిసార్ట్స్, చెట్లమల్లాపురం, కల్వాయి, కర్నూలు, ఆంధ్రప్రదేశ్.
(2) నివాసపు చిరునామా: శ్రీమతి ఎన్.జె. అనురాధ, భర్త: ఎన్.వి. జీవన్ జెస్సీ, హెచ్.నెం. 8-3-228/1280/509, జవహర్ నగర్, యూసఫ్‌గూడ, హైదరాబాద్-500045.
డియర్ సర్/మేడమ్
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, ఉద్యమ మిత్ర (ఎస్.ఎమ్.ఇ.) కర్నూలు బ్రాంచ్ నుండి M/s నవ్ రైజ్ ఫార్మాస్యూటికల్స్, ప్రొపరైటర్: శ్రీమతి. ఎన్.జె. అనురాధ, భర్త: ఎన్.వి. జీవన్ జెస్సీ గారు పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	వసూల తేదీ నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు
టర్మ్ లోన్ అకౌంట్ నెం. 33979910000123(పాతది) 33971570000125 (కొత్తది)	21-06-2016 తేదీన రూ.58,50,000/-	రూ. 83,37,670.90	17.01%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును పెద్దమ్మలలో వివరించిన అస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని 31.12.2017 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ. 83,37,670.90/- (అక్షరాల ఎనభై మూడు లక్షల యాభై వేల ఆరు వందల డబ్బై రూపాయలు మరియు తొలుత పైనలు) +** తదుపరి వడ్డీ, భద్రులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని చొప్పున మేము మీనియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందున్న నమ్మక లేకుండా ఏ విధంగానూ పెద్దమ్మలలో తెలిపిన ఏ సెక్యూర్డ్ అస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధించబడుచున్నారు. సరదు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కులు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా అస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రసీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.
తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి
ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కల్వాయి, చెట్లమల్లాపురం గ్రామం, సర్వే నెం. 207/1, 207/3, అపార్ట్ ఎల్.టిస్ నెం. 1/69, మొత్తం 625 చ.గజాలలో సాయి సన్నిధి రిసార్ట్స్‌లో ఫ్లాట్ నెం.8 (దక్షిణ భాగం). **హద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం. 06 లో స్థలము, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇదే ఫ్లాట్‌లో మిగతా సగం స్థలము, దక్షిణం: ఫ్లాట్ నెం.9 లోని స్థలము. **కొలతలు:** తూర్పు– పడమర: 150 అ॥ లేదా 45.72 మీ॥, ఉత్తరం–దక్షిణం: 37.5 అ॥ లేదా 11.43 మీ॥, మొత్తం 625 చ.గజా.
టైటిల్ హోల్డర్ పేరు: శ్రీమతి. ఎన్.జె. అనురాధ, భర్త: ఎన్.వి. జీవన్ జెస్సీ.
తేది: 21-09-2024, ప్రదేశం: కర్నూలు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

యూకో బ్యాంక్ UCO BANK (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
మిడ్ కార్పొరేట్ బ్రాంచ్: బంజారాహిల్స్, ప్లాట్ నెం. 8-2-418, కృష్ణమ్మ టవర్స్, రోడ్ నెం. 4 & 7, బంజారాహిల్స్, హైదరాబాద్-500034
(రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
దిగువ సంతకందారు యూకో బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించడాని రుణగ్రహీత: మెస్సర్స్ న్యూ సోనిక్ బార్ బెవెర్జ్, మరియు దాని యజమాని శ్రీ వంశజ్ కుమార్ ఛుటోలియా తండ్రి బిసోద్ కుమార్ జైన్ మరియు శ్రీ పారస్ మాల్ జైన్ తండ్రి రిటైర్ బిసోద్ కుమార్ జైన్ లకు తేది: 01.07.2024 గల డిమాండ్ నోటీసును జారీచేసి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో వివరించిన విధంగా **తేది: 20.05.2024** నాటికి **రూ. 48,06,373.88 (రూపాయలు నలభై ఎనిమిది లక్షల ఆరు వేల మూడు వందల డెబ్బై మూడు మరియు పైనలు ఎనభై ఎనిమిది మాత్రమే)** మరియు సంరక్షణవలన కలిగిన ఖర్చులు, వ్యయములతో పాటుగా పై సదరు మొత్తంపై కాంట్రాక్చువల్ ధర వడ్డీ భవిష్యత్ వడ్డీతో (బ్యాంక్ క్రెడిట్ ఖాతా కొరకు తేది: 30.03.2024 వరకు వడ్డీ మరియు GECL ఖాతా కొరకు తేది: 04.02.2024 వరకు వడ్డీ కలిపి) సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా వారిని కోరడం జరిగింది.
ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంవలన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప విభాగం (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని తేది: 09 అక్టోబర్, 2024న స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ జరపరాదని మరియు సదరు ఆస్తితో అరువు ఏదేని లావాదేవీ 20.05.2024 నాటి **రూ. 48,06,373.88 (రూపాయలు నలభై ఎనిమిది లక్షల ఆరు వేల మూడు వందల డెబ్బై మూడు మరియు పైనలు ఎనభై ఎనిమిది మాత్రమే)** మరియు సదరు మొత్తంపై సంరక్షణవలన కలిగిన ఖర్చులు, వ్యయములతో పాటుగా పై సదరు మొత్తంపై కాంట్రాక్చువల్ ధర, భవిష్యత్ వడ్డీ (బ్యాంక్ క్రెడిట్ ఖాతా కొరకు తేది: 30.03.2024 వరకు మరియు GECL ఖాతా కొరకు తేది: 04.02.2024 వరకు వడ్డీ కలిపి) సదరు మొత్తం కొరకు యూకో బ్యాంక్ యొక్క ఛార్జ్‌కు లోబడి మాత్రమే ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని ఋణగ్రహీతలను కోరడమైనది.
సెక్యూర్డ్ స్థిరాస్తి యొక్క వివరాలు: తెలంగాణ రాష్ట్రం, ఎం.ఎం. జిల్లా, సబ్ రిజిస్ట్రార్ ఉప్పల్ యొక్క రిజిస్ట్రేషన్ పరిధిలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా క్రింద కలదు) మహానగర పాలక సంస్థ